తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, అక్టోబర్ 25, 2025 | సంపుటి-1 సంచిక-312 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

## బీఆర్ఎస్ వాసన
# ఇంకా పోలేదా

- ఇంకా వాళ్లతో మిలాఖత్ అయ్యారా
- మాటల్లో కాదు.. చేతల్లో చూపించండి
- డ్రగ్స్,గంజాయ్ పై ఉక్కుపాదం మోపాలి
- అభివృద్ధి పై అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- మెదక్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి
- పెండింగ్ పనులు పూర్తిచేయాలి
- ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- సమీక్షలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

7



# ఆబ్కారీ శాఖలో
# మోనార్క్!
## ఆయన రూటే సపరేటు




- ఆందోల్ నియోజకవర్గంలో అవినీతి అధికారి
- నిత్యం వివాదాలమయం
- అక్రమాలతో అపహాస్యం
- తన కన్ను పడిందా వారి వ్యాపారం గోవిందా
- సహకరిస్తే అందలం..లేదంటే తరచూ దాడులు
- ఫిర్యాదుల సమాచారం అక్రమార్కులకు చేరవేత
- తనిఖీలకు వెళ్తే ముందస్తుగా వ్యాపారులకు సమాచారం
- ఫిర్యాదులు అందినా చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

3



(రేపటి సంచికలో అవినీతి అధికారిపై మరో కథనం)

ఆబ్కారీ శాఖలో అవినీతి జలగ రాజ్యమేలుతోంది...అవినీతి ఆరోపణలు, నిత్యం వివాదాలతో ఆ శాఖ పరువు బజారున పడుతున్నది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆందోల్ నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకోవడం గమనార్హం. తీవ్ర అవినీతి ఆరోపణలు, అక్రమ వ్యవహారాలు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారి తీరు ఆ శాఖను అపహాస్యం చేస్తున్నాయి...తనను ఎవరు ఏం చేయరనే ధీమా..ఉన్నతాధికారులు పట్టించుకునే వారే కరువవడంతో ఆ అధికారికి ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. మామూళ్ల మత్తులో ఊగుతూ తూగుతూ, తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు అధికారి మద్యం విక్రయాలతో పాటు మామూళ్ల వసూళ్లలోనూ టార్గెట్లను పెట్టుకుని, పని చేస్తున్నారని తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా, అతనిపై ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

### జిల్లాలో సమర్థవంతంగా
## ఈ ఫైల్స్ ఆఫీస్ అమలు

- అన్ని శాఖల అధికారులు ఫైల్స్ ను ఈ ఆఫీసులోనే పంపాలి
- జిల్లాలో 95% ఈ ఆఫీస్ అమలు
- ఇప్పటి వరకు 2031 ఫైల్స్ ఈ ఆఫీస్ లో క్లియర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

7



## ఆత్మీయతతో వచ్చి
# అనంత లోకాలకు

కర్నూల్ బస్సు ప్రమాద ఘటనలో మెదక్ జిల్లాకు చెందిన తల్లీ కూతుళ్ళ సజీవ దహనం





మెదక్ (సిరిన్యూస్): ఆత్మీయులను కలవడానికి వచ్చి అగ్నికి ఆహుతి అయ్యారు. మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన తల్లి కూతురు ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో సజీవ దహనం అయ్యారు. కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో తల్లీ కూతుళ్లు మంగ సంధ్యారాణి(43), మంగ చందన (23) ప్రాణాలు కోల్పోయారు.

10





## అడిగేదెవరనుకున్నారు..
# ఆ ఆఫీసర్లు

- సెల్ ఫోన్ చాటింగ్ తో సొల్లు కబుర్లు
- సమీక్షలో అధికారుల ఇష్టారాజ్యం
- కలెక్టర్, ఎమ్మెల్యే సీరియస్ గా సమీక్ష చేస్తుంటే సెల్ ఫోన్ తో ఆడుతున్న ఉద్యోగులు
- ప్రజా సమస్యలు పట్టని ఉద్యోగులు
- నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలపై చర్యలుండాలంటున్నా ప్రజా సంఘాలు

2







# అడిగేదెవరనుకున్నారు.. ఆ ఆఫీసర్లు



- సెల్ ఫోన్ చాటింగ్ తో సొల్లు కబుర్లు
- సమీక్షలో అధికారుల ఇష్టారాజ్యం
- కలెక్టర్, ఎమ్మెల్యే సీరియస్ గా సమీక్ష చేస్తుంటే సెల్ ఫోన్ తో ఆడుతున్న ఉద్యోగులు
- ప్రజా సమస్యలు పట్టని ఉద్యోగులు
- నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలపై చర్యలుండాలంటున్నా ప్రజా సంఘాలు





**మెదక్ ప్రతినిది (సిరి న్యూస్) :** అది మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్ష సమావేశం. సమావేశం నిర్వహిస్తున్నది మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. జిల్లా అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు. విచిత్రమేమిటంటే సమీక్ష లో పాల్గొన్న అధికారుల్లో మెజార్టీ ఆఫీసర్లు సెల్ ఫోన్ లలో ఆడుతూ, చాటింగ్ లు చేస్తూ సమావేశాన్నే మరిచిపోయేలా వ్యవహారించారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, కలెక్టర్ రాహుల్ రాజ్ లు ఒక్కో శాఖ పై సుదీర్ఘంగా చర్చిస్తుంటే... వాటిని అనుసరించాల్సిన అధికారులు మాత్రం సెల్ ఫోన్ లతో ఆడటం, నిద్ర పోవడం, పక్కన ఉన్న అధికారులతో మాట్లాడటం చూస్తుంటే డ్యూటీ పై వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోంది. ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజా సంఘాల నేతలు మండి పడుతున్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ ఎదుటే ఇలా వ్యవహారిస్తున్నారంటే సాధారణ జనంతో ఏ విదంగా వ్యవహారిస్తారో అర్థమవుతోంది.














# ఆబ్కారీ శాఖలో మోనార్క్!

(రేపటి సంచికలో అవినీతి అధికారిపై మరో కథనం)

## ఆయన రూటే సపరేటు

- ఆందోల్ నియోజకవర్గంలో అవినీతి అధికారి
- నిత్యం వివాదాలమయం
- అక్రమాలతో అపహాస్యం
- తన కన్ను పడిందా వారి వ్యాపారం గోవిందా
- సహకరిస్తే అందలం..లేదంటే తరచూ దాడులు
- ఫిర్యాదుల సమాచారం అక్రమార్కులకు చేరవేత
- తనిఖీలకు వెళ్తే ముందస్తుగా వ్యాపారులకు సమాచారం
- ఫిర్యాదులు అందినా చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ఆబ్కారీ శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి మోనార్క్‌లా వ్యవహరించడం పలు వివాదాలకు దారి తీస్తోంది. మోనార్క్ అధికారిపై ఫిర్యాదుల పరంపర రకరకాలుగా వస్తున్నప్పటికీ ఆబ్కారీ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. సదరు అధికారి తీరే సపరేటుగా ఉంటుంది. ఎవరైనా వైన్ దుకాణం గానీ, కల్లు దుకాణం ఆయన కంట్లో పడితే వారి దందా నడవడం చాలా కష్టం. తానే సమస్యను సృష్టించి రాజీ పేరుమీద లబ్దిపొందడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన చేసిందే చట్టం..ఆయన చెప్పేదే వేదంలా వ్యవహరించడంతో మద్యం వ్యాపారులు బెంబేలెత్తుతున్నారు. తనను ప్రసన్నం చేసుకుంటే లైసెన్సు లేకుండా దుకాణాలు సైతం నడుస్తాయి. ఇదేమిటని ప్రశ్నిస్తే వారి దందాకు చెక్ పడినట్లే. తరచూ దాడులు చేస్తూ వారిని వేధింపులకు గురి చేయడం, చివరికి వారినుండి అందినకాడికి వసూళ్ళు చేయడం ప్రవృత్తిగా మారిందనే ప్రచారం ఉంది.

### నియంతలా వ్యవహారం...

ఎక్సైజ్ శాఖలో మోనార్క్‌గా వ్యవహరిస్తున్న సదరు అధికారి లీలలు అంతా ఇంతా కాదు. ఓవైపు అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ అందినకాడికి దోచుకుంటూనే మరోవైపు కార్యాలయానికి వచ్చే వారిపట్ల నియంతలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే అదనుగా చేసుకొని కొందరు అక్రమార్కులు ఆందోల్ నియోజకవర్గంలో యథేచ్ఛగా అక్రమ మద్యం వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. తనకున్న అధికారాన్ని వినియోగించుకొని అక్రమార్కులకు అండగా కొనసాగడం వల్ల అసలైన మద్యం వ్యాపారులు తీవ్రస్థాయిలో మనోవేధనకు గురవుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేగాకుండా తనను కలవడానికి వచ్చే ఫిర్యాదుదారులు, కల్లు, మద్యం వ్యాపారుల సెల్‌ఫోన్‌లను బయటే పెట్టించి లోపలికి రావాలని హుకుం జారీ చేయడం గమనార్హం. ఇలా ఎందుకు చేస్తున్నారని బాధితులను ప్రశ్నిస్తే వారిని భయపెట్టి బెదిరించడానికని తెలిసింది.

### మంజూరు ఒకదగ్గర.. దుకాణం మరోచోట..

మద్యం దుకాణాల ఏర్పాటులో భాగంగా మద్యం దుకాణం మంజూరైన గ్రామం కాకుండా మరోచోట దుకాణం ఏర్పాటు చేయించిన ఘటనలు ఉన్నాయి. ఇది చట్ట వ్యతిరేకమని తెలిసినా తనను ఏమీ చేయలేరన్న ధీమాతో మద్యం వ్యాపారులతో కుమ్మక్కై వారి కల్తీ వ్యాపారానికి వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం. అంతేగాకుండా బ్రాండెడ్ మద్యం కల్తీ చేస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలిగా లైసెన్సు కల్లు దుకాణం ఉండగా ఎలాంటి అనుమతి లేకుండా బ్లాక్ కల్లు దుకాణం ఏర్పాటు చేసిన అక్రమార్కులకు సదరు అధికారి అండదండలు మెండుగా ఉన్నాయని ప్రచారం సాగుతోంది. చట్టరీత్యా అనుమతి లేకుండా అక్రమ కల్లు దుకాణం ఏర్పాటు చేస్తే వెంటనే ఆ దుకాణాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేయాలి. కానీ తూతూ మంత్రంగా తనిఖీ చేయడం, ఫిర్యాదు చేసిన వారి దుకాణాలపై కూడా కేసులు నమోదు చేయడం కొసమెరుపు.

### ఉన్నతాధికారులకు తెలిసినా...

ఆందోల్ నియోజకవర్గంలో మోనార్క్‌ల వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళినా సదరు అధికారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. తాజాగా ఈ అధికారిపై డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదులు అందాయి. అయినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. అటు అక్రమార్కులకు అండగా నిలుస్తూ ఉన్నతాధికారులను సైతం ప్రసన్నం చేసుకోవడంలోనూ ఆ అధికారికి వెన్నతో పెట్టిన విద్యగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖలో అవినీతి అధికారిగా చలామణి అవుతున్న అతనిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

### సమాచారం అందించండి..

ఆందోల్ నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖలో మోనార్క్ అధికారి అవినీతి, అక్రమాలపై పాఠకులకు సమాచారం అందించాలని సిరి దినపత్రిక కోరుతోంది. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయి. సమాచారాన్ని 9989778881 నంబరుకు అందించాలని కోరుతున్నాం.

### ఫిర్యాదు చేసిన వెంటనే సమాచారం చేరవేత...

ఎవరైనా అక్రమ మద్యం దుకాణాలపై, కల్లు వ్యాపారంపై ఫిర్యాదు చేస్తే వెంటనే అక్రమార్కులకు సమాచారం చేరవేసి పెద్ద ఎత్తున వారి నుండి లబ్ది పొంది వారికి మద్దతునివ్వడం సదరు అధికారికి అలవాటుగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. అంతేగాకుండా ఫిర్యాదు మేరకు సదరు దుకాణాలపై తనిఖీకి వెళ్ళే ముందు అక్రమార్కులు అక్కడినుండి తప్పించుకునేలా సహకరించడం, తూతూ మంత్రంగా తనిఖీ చేసి మమ అనిపించడం ఆనవాయితీగా మార్చుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.



# భారీ లారీ కంటేనర్ ను అధిక మద్యం సేవించి నడిపిన లారీ డ్రైవర్ అరెస్ట్






**సిద్దిపేట అక్టోబర్ 24 (సిరి న్యూస్):** సిద్దిపేట పట్టణ శివారులోని రాజీవ్ రహదారి పై ఒక భారీ కంటేనర్ లారీ TG 15 U 1144 నెంబర్ గల లారీ లో ఫ్లై ఆష్ లోడ్ ని గోదావరి ఖనీ, నుండి హైదరాబాద్ కు తీసుకో పోతున్న క్రమం లో గురువారం రాత్రి గోదావరిఖని నుండి బయలుదేరిన లారీని దాని డ్రైవర్ అధిక మద్యం సేవించి ఇష్టం వచ్చినట్లు, నియంత్రణ లేకుండా ప్రమాదకరం గా నడుపుతూ వస్తున్నా క్రమంలో లారీ వెనుకాల వస్తున్నా ఒకవ్యక్తి భారీ కంటేనర్ లారీ గురించి డైల్ 100 కాల్ చేయగా, సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగీలా దాబా చౌరస్తా వద్ద మద్యం సేవించి లారీ నడుపుతున్న వ్యక్తిని పట్టుకోవడానికి పెట్రో కార్ సిబ్బంది ప్రయత్నించగా వారిని చూసి లారీ దిగి పొలాల్లో కి పారి పోయి ఒక బావి వద్ద ఆగి మీరు నా దగ్గర కి వస్తే బావిలో దుకేస్తా అని బెదిరించగా 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ వెళ్లి మరి కొందరి ని పిలిచి లారీ డ్రైవర్ ని చాక చక్యంగా పట్టుకొని బ్రీత్ అనలైజార్ తో చెక్ చేయగా ఫలితం 471 mg వచ్చింది, తరువాత డ్రైవర్ ని ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించడం జరిగింది ఇట్టి విషయం గురించి పెట్రో కార్ సిబ్బంది అయినా A Shankar కాన్స్టే బుల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా SI అసిఫ్ కేసు నమోదు చేసి లారీ డ్రైవర్ ను అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కొరకు సిద్దిపేట కోర్ట్ లో హాజరు పరచనైనది

నిందితుల వివరాలు

1 సంతోష్/o తేజ్ రావు వయస్సు 40 సంవత్సరాలు, నివాసం, వృత్తి, డ్రైవర్, నివాసం: బండారు కుంట, బీదర్, కర్ణాటక

ఈ సందర్భంగా టూటౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ* ఎవరైనా పెద్ద వాహనాలు మద్యం త్రాగి నడిపి తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆసిఫ్, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



# బీబీపేట జంలాతండా న్యాయవాదికి డాక్టరేట్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించడంలో విశేష కృషి చేస్తున్న డిస్ట్రిక్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయవాది దేవి దాస్ నాయక్ కు గౌరవ డాక్టరేట్ లభించింది. భారత ప్రభుత్వ ఆధీనంలోని ఈ సంస్థ అందించే ఈ డాక్టరేట్ ను న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ భవన ఆవరణలో అందుకున్నారు. ముఖ్య అతిథులు జార్ఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ కర్పగ వినాయగం, పార్లమెంటు సభ్యుడు ప్రవీణ్ ఖండేల్వాల్, అడిషనల్ సెషన్స్ జడ్జి అపర్ణ స్వామిలు డాక్టరేట్ను దేవిదాస్ నాయక్కు ప్రదానం చేశారు. సంగారెడ్డి జిల్లా కోర్టులో చీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటూ పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తున్న దేవిదాస్ నాయక్ కు ఢిల్లీలో డాక్టరేట్ దక్కింది. మారు మూల గిరిజన తాండాకు చెందిన దేవిదాస్ నాయక్ కు డాక్టరేట్ పొందడం పై ఆయన సొంతతండా, కల్హేర్ మండలంలోని బీబీపేట జంలా తాండాకు చెందిన గిరిజనులు, కల్హేర్ మండల ప్రజలు, ఆయన మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# కొండపోచమ్మ అమ్మవారి ఆదాయం 88 లక్షల 90 వేలు

## కొండపోచమ్మ ఆలయం వద్ద బహిరంగ వేలం పాట..

**గజ్వేల్, అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన శ్రీకొండ పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద దేవాదాయశాఖ అధికారులు, ఆలయ ఈఓ రవి కుమార్, కొండపోచమ్మ చైర్మన్ అను గీత ,రెనోవేషన్ పాలకమండలి సభ్యుల, పోలీస్ సిబ్బంది, గ్రామపెద్దలు, పూజారుల సమక్షంలో శుక్రవారం బహిరంగ వేలంపాటను నిర్వహించారు.ఈ వేలం పాటలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి విక్రయించుకునే హక్కును తీగుల్ నర్సాపూర్ కు చెందిన బోయిని కిషన్ రూ.23 లక్షల 10 వేల వేలంపాడి దక్కించుకున్నారు, అమ్మవారి ఒడిబియ్యం, చీరల సేకరణ ను D,మహేష్ రూ. 25 లక్షల 70 వేలు.!కొబ్బరిముక్కల సేకరణ బసవరాజు రూ.7లక్షల.90 వేలు.!లడ్డు పులిహోర శ్రీకర్ రెడ్డి రూ.30 లక్షల 20 వేలు.!దేవాలయం ముందు పువ్వుల దుకాణం నవీన్ రూ.2 లక్షలకు వేలంపాడి దక్కించుకున్నారు.

ఈ సందర్భంగా ఈఓ రవికుమార్ మాట్లాడుతూ వేలంలో వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమచేసి ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, పాలకమండలి సభ్యులు కోట ఆశయ్య, చెక్కల నరేష్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ మహేందర్రెడ్డి, సిబ్బంది కనకయ్య, హరిబాబు, అంజయ్య, చందు, అర్చకులు గోవర్ధన్, కొండయ్య, తిరుపతి, లక్ష్మణ్, రమేష్, ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మినర్సింహారెడ్డి, గ్రామస్తులు యాదగిరి, కనకారెడ్డి, శ్రీను, స్వామి, ఐలయ్య, కనకయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు






# గీతంలో ఘనంగా సినీవారం

- విద్యార్థులను ఉత్సాహపరచిన దర్శకులు దేవా కట్టా, ప్రవీణ్ కాండ్రేగుల

**పటాన్ చెరు, అక్టోబర్ 24, (సిరి న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'సినీ వారం-2025: మీడియా, చలన చిత్రోత్సవాలను' ఈనెల 23-24 తేదీలలో ఘనంగా నిర్వహించారు. గీతం స్టూడెంట్ లైఫ్, ఎఫ్ఏబీవో సహకారంతో నిర్వహించిన ఈ వేడుకలలో పలుపోటీలు, కార్యశాలలు, ముఖాముఖి కార్యక్రమాలు సృజనాత్మకత, సినిమాటిక్ వ్యక్తీకరణ సమాహారంగా సాగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా, చిన్న నిడివి గల చలన చిత్రాలు (షార్ట్ ఫిల్మ్), ఎడిటింగ్, ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ పోటీలను నిర్వహించగా, దేశవ్యాప్తంగా వర్ధమాన చిత్ర నిర్మాతలు, మీడియా విద్యార్థులతో పాటు అమెరికాలోని డల్లాస్, దుబాయ్ నుంచి కూడా ఎంట్రీలు రావడం విశేషం. తొలిరోజు ప్రముఖ ఫోటోగ్రాఫర్ మహేష్ పమిడిమర్తి ట్రావెల్ ఫోటోగ్రఫీపై ఉపన్యసించగా, ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సంభాషణలు రాయడంపై (డైలాగ్ రైటింగ్) కార్యశాలను నిర్వహించారు. చివరగా, స్ఫూర్తిదాయకమైన చలన చిత్ర ప్రదర్శనతో ముగిసిన తొలిరోజు కార్యక్రమాలలో పలువురు విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. చివరి రోజు, దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల నేతృత్వంలో చిత్ర నిర్మాణం (ఫిల్మ్ మేకింగ్), స్క్రీన్ రైటింగ్ పై వర్క్ షాపులను నిర్వహించారు. ఆ తరువాత ఎంపిక చేసిన షార్ట్ ఫిల్ములను ప్రదర్శించారు. ఇక ఈ వేడుకలకే తలమానికంగా నిలిచిన దర్శకుడు సందీప్ రాజ్, గీతం పూర్వ విద్యార్థి, ప్రముఖ నటుడు హర్ష చెముడు తో ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. చిత్ర పరిశ్రమలో తమ ప్రయాణం, విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను వారు విద్యార్థులతో పంచుకున్నారు. ఈ రెండు రోజుల ఉత్సవాలలో పాల్గొన్న ఔత్సాహిక విద్యార్థులు, చిత్ర నిర్మాణం, సంభాషణ రచన, స్క్రీన్ రైటింగ్ గురించి ప్రాథమిక అవగాహనను పొందారు. సినీ నిపుణులతో సంభాషించేటప్పుడు విద్యా ర్థులు సినిమా పట్ల తమ అభిరుచిని తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఓ సృజనాత్మక వేదికగా తోడ్పడింది. తమకు అభ్యాస అనుభవంతో పాటు సృజనాత్మక దృక్పథాన్ని పెంపొందించేలా అర్థవంతమైన, స్ఫూర్తిదాయకమైన సినీవారం నిర్వహించిన జీస్టూడియో బృందానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపిక చేసిన చిత్రాల ప్రదర్శనకు దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల, గీతంలోని మీడియా స్టడీస్ విభాగాధిపతి సంజీవ్ కుమార్, అధ్యాపకుడు సుబ్బు పేటేటి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మొత్తంగా సినీ వారం విజయవంతం కావడంపై జీ-స్టూడియో బృందం హర్షాతిరేకాలను వ్యక్తపరిచింది.



# మధుర రెస్టారెంట్ గ్రాండ్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అందోల్ అక్టోబర్ 24( సిరిన్యూస్) :**అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేసిన మధుర ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్ ముఖ్యఅతిథిగా చిట్టి బాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ, ఈ, మధుర ఫ్యామిలీ రెస్టారెంట్ అందరికీ అందుబాటులో పెట్టినందుకు రెస్టారెంట్ యజమానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బురిడి శివ, అశోక్ , తదితరులు పాల్గొన్నారు. ఈ రెస్టారెంట్ లక్ష్మీదేవి ఆశీస్సులతో మంచిగా నడవాలని కోరుకుంటూ మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని చిట్టిబాబు అన్నారు.

# 11 మంది జూదరులపై కేసు నమోదు



**జహీరాబాద్. అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** జూదమాడుతున్న 11మంది జూదరులపై కేసు నమోదు. నమ్మదగిన సమాచారం మేరకు న్యాల్ కల్ మండలం, రాజుల గ్రామంలోని జర్నప్ప వ్యవసాయ క్షేత్రంలో చెరుకు తోటలో జూదం ఆడుతున్న 11 మంది జూదరులను నేడు అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సుజిత్ తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన 11 మంది వ్యక్తులు జూదం ఆడుతుండగా వారి వద్ద నుండి రూ:1,80,000 నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.

# ఇష్టంతో చదవండి

- ఫలితాలు, మీ చెంతకే వెతుక్కుంటూ వస్తాయి
- 10వ తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన
- మండల విద్యాధికారి ఎన్. శంకర్

**సదాశివపేట. అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలో గల వెల్టూర్ గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం, ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఉన్నత పాఠశాల వెల్టూర్ నందు 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి, విద్యార్థులకు జరుగుచున్న సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్.ఏ)-1 పరీక్షలను పరిశీలించి, విద్యార్థులకు పలు సూచన లు అనగా ప్రశ్నాపత్రంలో వచ్చిన ప్రశ్నలు జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని, అర్థం కాని విషయాలను,పరీక్షా అనంతరం సబ్జెక్టు టీచర్లకు అడిగి నివృత్తి చేసుకోవాలని తెలపడం జరిగిందన్నారు, అదేవిధంగా ప్రతిరోజు ఇంటి వద్ద ఉదయం, సాయంత్రం విషయాల వారీగా సమయ సారణి వేసుకొని, ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలని, అర్ధం కాని విషయాలను తరగతిలో టీచర్స్ ను అడిగి తెలుసుకోవాలని తెలుపడం జరిగిందన్నారు. ఇష్టంతో చదివినట్లయితే ఫలితాలు మీ చెంతకే వెతుక్కుంటూ వస్తాయన్నారు. ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో పూర్వ ప్రాథమిక తరగతిని పరిశీలించగా ఇప్పటివరకు 9 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందడం జరిగిందని హెచ్.ఎం తెలిపారని, ఇంకా సంఖ్యను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెచ్.ఎంకు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎంలు కుబ్యానాయక్, రామ్ నర్సింహారెడ్డి, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.





# నిబంధనలను పాటించని పుల్కల్ లోని శ్రీదా హాస్పిటల్ సీజ్







**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** పుల్కల్ గ్రామంలో ఉన్న శ్రీదా హాస్పిటల్ ను అర్హత లేని వైద్యుడు నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది, సంబంధిత ఆసుపత్రి అర్హత కలిగిన వైద్యుని పేరుతో నమోదై ఉన్నప్పటికీ, ఆయన తరచుగా హాస్పిటల్లో హాజరు కాని పరిస్థితి, అర్హత లేని వ్యక్తులు వైద్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలింది. దీని పై శుక్రవారం విచారణ నిర్వహించబడింది. నిబంధనలను పాటించకపోవడం కారణంగా, శ్రీదా హాస్పిటల్ ను సీజ్ చేయడం, వారికి తాకీదులు జారీ చేయడం జరిగి, 5 రోజులలో వివరణ సమర్పించవలసిందిగా ఆదేశాలు జారీ చేయబడినవి. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా, అర్హత లేని వ్యక్తులు వైద్య సేవలు నిర్వహించకుండా కఠిన చర్యలు తెలియజేయబడుతుంది. తీసుకుంటామని సందర్భంగా సంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్.నాగ నిర్మల ఒక ప్రకటనలో తెలియజేసారు.



# యువత భవిష్యత్‌కు మార్గదర్శకంగా గైడెన్స్ సెంటర్

- మిల్లీ ఫోరం సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభం
- ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్.కె. ఉస్మాన్, ఎంఏకె. పైసల్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇస్లామిక్ సెంటర్ లో మిల్లీ ఫోరం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన గైడెన్స్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించారు. మిల్లీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ అబ్దుల్ వహీద్, మహమ్మద్ ముక్తార్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మిల్లీ ఉమూర్ సెక్రెటరీ డాక్టర్ ఎస్ కె ఉస్మాన్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏకె పైసల్ చేతుల మీదగా సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.ఉస్మాన్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉద్యోగార్థులు, కుటుంబ సంబంధిత కలహాలపై కౌన్సిలింగ్ యువతకు ఉద్యోగావకాశాలు ,విద్యార్థులకు చదువులో మరెన్నో సమస్యలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని, యువత తమ భవిష్యత్ ప్రణాళికలకు మార్గ దర్శకంగా ఈ గైడెన్స్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంఏకె పైసల్ మాట్లాడుతూ మిల్లీ ఫోరం ప్రజల అవసరాల కోసం ఇప్పుడు ముందు వరుసలో ఉంటుందని, పూర్వం ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలపై అవగాహన కల్పించడం, యువతకి కెరీర్ గైడెన్స్ ఇవ్వడం, వివిధ కోర్సుల వివరాలు అందించడం వంటి సేవలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులో ఉంటాయని అన్నారు. యువతలో ఉన్న అపార నైపుణ్యాన్ని వెలికితీసి, కాలానికి తగినట్టుగా తీర్చిదిద్దితే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సుసాధ్యమవుతుందని అన్నారు. దేశానికి యువతను ఒక వెన్నుముక లాంటి వారిని, జాతికి వారు తరగని ఆస్తి అని అన్నారు. జాతి నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువతకు ఇప్పుడు కొనసాగుతున్న షార్ట్ టర్మ్ కోర్సులు, స్కిల్ డెవలప్మెంట్, జాబ్ ఓరియంటెడ్ కోర్సుల గురించి యువతలో అవగాహన కల్పించాలని మిల్లీ ఫోరం సభ్యులనుకు సూచించారు. అభివృద్ధిలో శరవేగంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇలాంటి సెంటర్లు ప్రారంభించడం అన్ని రంగాల వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మిల్లీ ఫోరం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ ఔర్ ఖారి అబ్దుల్ రజాఖ్ సహాబ్,రాష్ట్ర అసోసియేట్ సెక్రెటరీ సయ్యద్ మునీరుద్దీన్, ఎంఎ హకీమ్, ఉపాధ్యక్షులు సయ్యద్ షానవాజ్, షప్యూర్ రహ్మాన్, మహమ్మద్ ఖమర్ అలం, మహమ్మద్ మహమూద్ అలీ, జాయింట్ సెక్రెటరీలు ఎం.ఎ.గఫార్, మహమ్మద్ ముజాహిద్ అలీ, ఎంఎ.రషీద్, అడ్వైజర్లు మహమ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ కమురుద్దీన్ బుఖారీ, మౌలానా ఇబ్రహీం ఖాన్, మీల్లీ ఫోరం సభ్యులు మత పెద్దలు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పండగకు కూతురి ఇంటికి వచ్చి

- తిరిగి వెళుతుండగా అనంత లోకానికి
- కర్నూలు బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతైన తల్లి, కుమారుడు



**పటాన్ చెరు, అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** దీపావళి పండగకు కూతురి ఇంటికి వచ్చి, పండగ అయి పోయిన తర్వాత తిరిగి ఊరు వెళుతుండగా బస్సు ప్రమాదంలో తల్లి, కుమారుడు ఇద్దరు అగ్నికి ఆహుతై, మృతి చెందారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్ బస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు వద్ద అగ్ని ప్రమాదం సంభవించగా బస్సులో ప్రయాణిస్తున్న వారిలో బెంగళూరుకు చెందిన ఫిలోమినన్ బేబీ (64), కిషోర్ కుమార్ (41) హెచ్ఏఎల్ వాలంటరీ రిటైర్డ్ ఉద్యోగి ఉన్నారు. దీపావళి పండుగ సందర్భంగా బెంగళూరు నుండి పటాన్ చెరు లోని కృషి డిఫెన్స్ లో మృతుడి అక్క పద్మ ప్రియా, బావ రాము ఇంటికి రాత్రి వచ్చి పటాన్ చెరు అంబేద్కర్ చౌరస్తా వద్ద కావేరి ట్రావెల్ బస్సు ఎక్కి బయలు దేరారు. కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదంలో ఇరువురు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. కర్నూలు వద్ద బస్సు ప్రమాదంలో కుటుంబీకులు మరణించిన విషయం తెలియడం తో పటాన్ చెరు పట్టణ పరిధి లోని కృషి డిఫెన్స్ కాలనీలో ఉంటున్న మృతుడి అక్క, బావలు సంఘటన స్థలానికి వెళ్లారు. బస్సు ప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి చెందడంతో కాలనీవాసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటన తో కాలనీ లో సైతం విషాద ఛాయలు నెల కొన్నాయి.

# అప్పుల బాధతో ఒకరి మృతి

**పటాన్ చెరు, అక్టోబర్ 24, (సిరి న్యూస్):** అప్పుల బాధ తో ఒకరు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధి లోనీ ముత్తంగి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఏ ఎస్ ఐ అక్బర్ ఖాన్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుర్మ శివ (40), స్వంత గ్రామం పిట్లం మండలం బ్రాహ్మణ పల్లి. బ్రతుకు తెరువు కోసం గత 15 ఏళ్ళ క్రితం పటాన్ చెరు లోని ముత్తంగి గ్రామం వచ్చి స్థిర పడ్డారు. డ్రైవర్ గా చేస్తూ జీవనాన్ని కోన సాగిస్తున్నారు. నిన్న గురువారం రాత్రి సమయం 7:30 గం॥ లకు వచ్చి ఇంట్లో బార్య శివ లీల తో మాట్లాడి, బయటకు వెళ్ళి వస్తానని చెప్పి బయటకు వెళ్ళాడు. ఎంత సేపటికి రాక పోవడం తో చుట్టు పక్కల వెతికిన కనపడక పోవడం తో, ఇంటికి కొద్ది దూరంలో ఉన్న అత్త గారి ఇంట్లోకి వెళ్లి చూశారు. అత్త వారు ఊరికి వెళ్ళిడం తో ఇంట్లో ఎవరు లేరు. ఆ ఇంట్లో లోపలి నుండి గడియ పెట్టి ఉండడంతో బార్య శివ లీల ఇతర బంధువులు తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్ళి చూడగా, ఫ్యాన్ కొండికి నైలాన్ తాడు తో ఉరి వేసుకొని కనిపించాడు. ప్రక్క వాళ్ళ సహాయం తో అతన్ని కిందికి దించి, వెంటనే.పోలిసు వాళ్ళకు ఫోన్ చేసి, అంబులెన్స్ లో స్థానిక. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వైద్యులు అతడిని చనిపోయినట్లు నిర్ధారించారు. తన భర్త తరచు అప్పులు ఉన్నాయని నాతో విచెప్పి బాధ పడే వాడని మృతిని బార్య శివ లీల పోలీసుల కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఆమె పిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ తెలిపారు.

# యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 24 (సిరి న్యూస్):** సంగారెడ్డి తారా ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, క్యారియర్ గైడెన్స్ సెల్, కామర్స్ విభాగము ఆధ్వర్యంలో జ్ఞాన ప్రబోధిని అనే స్వచ్ఛంద సంస్థ సహాయముతో యువతలో నైపుణ్య అభివృద్ధి అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రవీణ తెలిపారు. యువత వివిధ అంశాలకు సంబంధించి అన్ని రకాల నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే సమాజంలో రాణించగలుగుతారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోలాపూర్ కి చెందిన జ్ఞాన ప్రబోధిని స్వచ్ఛంద సంస్థ జాయింట్ సెక్రెటరీ అమూల్ గాంగ్లి తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇంటర్వ్యూను ఎదుర్కొనేటప్పుడు ఎటువంటి భాష, భావ ప్రకటన, హావ భావాలు వంటి నైపుణ్యాలు ఏ విధంగా సాధించాలి, అదేవిధంగా బయోడేటా తయారీలో ఎటువంటి మెలుకువలు పాటించాలి వంటి అంశాలను నాయకత్వ లక్షణాలు మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ లో వివరించడం జరిగింది. జ్ఞాన ప్రబోధిని సంస్థకు మరియు కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందములో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడే వివిధ రకాల కార్యక్రమాలను ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, కామర్స్ విభాగధిపతి జ్యోతి, క్యారియర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ కరుణ, ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.



# గోరక్షకులపై దాడి సరికాదు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పైన గో స్మగ్లర్ లు గుండాల బుల్లెట్ ఫైర్ ను తీవ్రంగా బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రాంగణంలో గోమాతలను తరలిస్తున్న గో స్మగ్లర్ లను అడ్డుకునే సమయంలో ప్రశాంత్ సింగ్ అలియాస్ సోను సింగ్ మీద గన్ ఫైరింగ్ జరపడం వల్ల వారు యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. గోమాత సేవ, గోరక్ష చేసిన వారికి ప్రభుత్వాలు అండగా ఉండాలని మీరు గతంలో మాట్లాడడం జరిగింది. ఇప్పుడు మీరు ప్రభుత్వంలో ఉండి కూడా నిద్రమత్తులో ఉంది అనడానికి ఇదొక నిదర్శనం అలాగే నిజామాబాద్ లో ఒక విధులను సక్రమంగా నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టబుల్ని చంపడం చాలా బాధకారం ఇలాంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దోషులను ఫాస్ట్ ట్రాక్కోర్టు ద్వారా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎవరైతే ఇలాంటి దారుణాలకు పాల్పడిన అటువంటి వ్యక్తులను వారి వెనకాల ఉన్నటువంటి వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# ఆపదలో ఉన్నవారికి అండగ నిలిచిన బీఆర్ఎస్ యువ నాయకుడు



**అమీన్ పూర్, అక్టోబర్ 24, (సిరిన్యూస్) :** సిద్దిపేట నుండి శంకర్ పల్లి పట్టణంలో ఒక శుభకార్యానికి వెళ్తున్న టిఎస్ 06 ఇఎచ్ 6678 నెంబర్ గల రెనాల్ట్ లాడ్జి కారు ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 3 ముత్తంగి దాటగానే సాంకేతిక లోపంతో కారు ఇంజన్ నుండి పొగలు రావడంతో అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే కిందికి దిగి పక్కకు ఆపిన సమయంలోనే ఒక్కసారిగా మంటలు అంటుకొని కారు అగ్నికి అహుతయింది, అటువైపు వెళుతున్న బిఆర్ఎస్ నాయకుడు మాణిక్ యాదవ్ వారి కారును పక్కన ఆపుకొని వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చి, ట్రాఫిక్ ను క్లియర్ చేశాడు, ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆపేశారు, కారులో ఉన్న ప్రయాణికులకు మాణిక్ యాదవ్ తోడుగ ఉండి వారి శుభకార్యానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాడు, ఆపద సమయంలో సహాయం చేసిన మానిక్ యాదవ్ కు కారు ప్రయాణికులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అటువైపు వెళుతున్న రింగ్ రోడ్డు ప్రయాణికులు యువ నాయకుడ్ని ప్రశంసించారు.





# బీఆర్ఎస్ వాసన ఇంకా పోలేదా

- ఇంకా వాళ్లతో మీలాఖత్ అయ్యారా
- మాటల్లో కాదు.. చేతల్లో చూపించండి
- డ్రగ్స్,గంజాయ్ పై ఉక్కుపాదం మోపాలి
- అభివృద్ధి పై అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- మెదక్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి
- పెండింగ్ పనులు పూర్తిచేయాలి
- ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- సమీక్షలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి (సిరి న్యూస్) :** ఇంకా బిఆర్ఎస్ వాసన పోలేదా.. ఇంకా వాళ్లతో మీలాఖతై పనిచేస్తున్నారా.. కోనాపూర్ సొసైటీ విచారణ ఏమైంది... ఇప్పటికి మూడు సార్లు చెప్పాను.. ఇక మీఇష్టం.. అంటూ జిల్లా కో ఆపరేటివ్ అధికారిపై ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు.శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరఫర, శ్రీ సంక్షేమ, పారిశ్రామిక, ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి శాఖల, గృహ నిర్మాణ, విద్యుత్, మున్సిపాలిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ అధికారులు మాటల్లో కాదు.. చేతల్లో చూపించాలి అని ఆదేశించారు.డ్రగ్స్, గంజాయ్ పై ఉక్కుపాదం మోపాలన్నారు. పొల్యూషన్ వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఎంత పెద్దోళ్ళు అయినా వదిలేదిలేదన్నారు. ప్రజల జీవితాలే తనకు ముఖ్యమన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. నూతన పిహెచ్సి, సబ్ సెంటర్ల నిర్మాణం జరగాలన్నారు. మాయంపేట హాస్పిటల్ కు నూతన డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు . కొత్తపల్లి బ్రిడ్జి, శంకరంపేట్.. మెదక్ రోడ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. దూప్ సింగ్ తండా ఏడుపాయల రోడ్డు, ఏడుపాయల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పాపన్నపేట్ ,కొత్తపల్లి కాలువల మరమ్మతులు చేయాలని రాయినపల్లి, కొంటూరులలో నిర్మాణాలు పట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ను మరింత వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు వాహనాలు సిద్ధం చేశామని, హమాలి కూడా పూర్తి అందుబాటులో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో అపరిశుభ్రం, వీధి దీపాలు వెలగడం లేదని సమస్య ఉందని ఫిర్యాదులు వచ్చాయని, పంచాయతీ అధికారిని త్వరితగతిన ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ ,పట్టణ ప్రాంతాల్లో నిరంతరం పాగింగ్ జరగాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాలుష్య నివారణ చేయాలన్నారు. ప్రజలకు కాలుష్యం ఇబ్బంది ఉంటే ఎంత పెద్ద వారినైనా వదలకుండా ప్రజల గురించి నేను పోరాడుతానని ఉద్ఘాటించారు. అసలైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. కొన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కరెంటు తీగలు వేలాడుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయని దాని విద్యుత్ అధికారులు సరి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు ప్రజలతో బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.పాత పనులు త్వరగా పూర్తి చేసి,నూతన పనులు ఎమైన ఉంటే ప్రణాళికలు చేసి పంపాలన్నారు. అధికారులు పంపిన ప్రణాళికలు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులన్నీ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి అధికారులు పాల్గొన్నారు.






# జిల్లాలో సమర్థవంతంగా ఈ ఫైల్స్ ఆఫీస్ అమలు



- అన్ని శాఖల అధికారులు ఫైల్స్ ను ఈ ఆఫీసులోనే పంపాలి
- జిల్లాలో 95% ఈ ఆఫీస్ అమలు
- ఇప్పటి వరకు 2031 ఫైల్స్ ఈ ఆఫీస్ లో క్లియర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్ 24 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లాలో అన్ని శాఖల్లో పారదర్శకత ,జవాబుదారీతనం తీసుకురావడానికి "ఈ"ఫైల్స్ ను ఎవరూ కూడా తారుమారు చేయడానికి వీలు లేకుండా ప్రతిష్టాత్మకంగా జిల్లా కలెక్టర్ ఈ ఆఫీసులోనే ప్రారంభించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ లాగిన్ లో వచ్చిన .2031. ఫైల్స్ ను ఈ ఆఫీసు పద్ధతిలో పరిష్కరించి చేసి ఆదర్శవంతంగా నిలిచారు. శుక్రవారం నాటికి జిల్లా కలెక్టర్ లాగిన్ లో ఒక్క ఈ ఆఫీస్ ఫైల్స్ కూడా పెండింగ్ లేకుండా 100% క్లియర్ చేసి పూర్తిగా పరిష్కరించడం గర్హనీయం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 95% ఫైల్స్ ను అన్ని శాఖల అధికారులు ఈ ఆఫీస్ పద్ధతిలోనే లోనే పంపిస్తున్నారని మిగిలిన 5% ఫైల్స్ కూడా ఫస్ట్ నవంబర్ నుండి ఈ ఆఫీస్ లోనే రావాలని అన్ని శాఖలను ఆదేశించడం జరిగిందన్నారు. నవంబర్ ఒకటో తారీకు నుండి నుండి ఒక్క ఫైల్స్ కూడా మాన్యువల్ గా వస్తే అంగీకరించడం జరగదని ,100% ఫైల్స్ ఈ ఆఫీసులోనే పంపి "లెస్ పేపర్" అనే నినాదాన్ని ముందుకు తీసుకు వస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ లాగిన్ లోనే జీరో పెండెన్సీ ఉంచడం వల్ల ఇతర అధికారులు కూడా ఫైల్స్ ను తొందరగా క్లియర్ చేస్తారని అన్నారు.

# మెరుగ్గైన వైద్యం అందించాలి

- వైద్యులు సమయపాలన పాటించాలి
- పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్ (సిరిన్యూస్) :** వైద్యులు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యులకు సూచించారు.శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ హాజరు పుస్తకాలను, మందులను పరిశీలించి రోగులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులందరూ తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు.పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందాలన్నారు. అందుబాటులో అన్ని రకాల మందులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది



# అక్రమ కార్మికుల బదిలీలను ఆపాలి



- **మజ్దూర్ సంఘం ఆధ్వర్యంలో సమ్మె బాట**

**చేగుంట అక్టోబర్ 24,సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామ శివారులో ఉన్న అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికులు అక్రమ బదిలీలు ఆపాలంటూ 18 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పరిశ్రమ మజ్దూర్ సంఘం జనరల్ సెక్రెటరీ కుల్ల నర్సింలు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పరిశ్రమలో స్థానికంగా ఉన్న 69 మంది శాశ్వత కార్మికులను,ఢిల్లీ, చత్తీస్గడ్, లాంటి రాష్ట్రాలకు అకారణంగా ముగ్గురు కార్మికులను అక్రమంగా బదిలీ చేశారని, ఈబదిలీలను వెంటనే రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.యాజమాన్యం తమ అభ్యర్థనను ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో, జిల్లా కలెక్టర్, ఎంపీ, కార్మిక శాఖ మంత్రివర్యులకు, తమ సమస్యలను వివరించిన, స్థానికులంగా స్పందించిన, అధికారులు మంత్రివర్యులు, కానీ కంపెనీ యజమాన్యం, స్పందించడం లేదని, మాకు ఢిల్లీ హెడ్ ఆఫీస్ నుంచి పర్మిషన్ రావాలని మొండి వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు, ప్రతి సంవత్సరం దసరా దీపావళికి ఇచ్చే బోనస్ కూడా యజమాన్యం ఇవ్వడంలేదని , మా పొట్ట కొట్టిందని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం లో కోశాధికారి కుంట రాజ్ కుమార్, మిరుదొడ్డి కుమార్, చవాన్ సురేష్, నవీన్ యాదవ్, నంద్యాల శ్రీనివాస్, పెద్ద కృష్ణ, సునీల్ పాస్వాన్, యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






# మూల్యాంకన కేంద్రాన్ని మెదక్ లోనే ఏర్పాటు చేయాలి

- **పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం**



**మెదక్ అక్టోబర్ 24 (సిరిన్యూస్) :**పదవ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని పిఆర్టియు టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు మేడి సతీష్ రావు,సామ్యా నాయక్ లు కోరారు.శుక్రవారం పిఆర్టీయు ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టరేట్ లో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. అందుకు ఎమ్మెల్యే రోహిత్ రావ్ సానుకూలంగా స్పందించి గౌరవ ముఖ్యమంత్రితో మాట్లాడి తప్పకుండా మూల్యాంకన కేంద్రాన్ని మెదక్ లో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఎలాంటి సమస్యనైనా తక్షణమే స్పందించి పరిష్కారం చూపే ఎమ్మెల్యే గారికి పిఆర్టియు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గజవాడ మహేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీల్, బుచ్చి రాములు, సత్యనారాయణ రాజు, భీమ్లా, నాగరాజు, కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

- **డాక్టర్ వెంకటయ్య**



**చిలిపిచేడ్, (సిరిన్యూస్) :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య అన్నారు. మెదక్ జిల్లా చిలిపిచ్చాడు మండలంలోని శిలాంపల్లి గ్రామంలో పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధిని నివారణ టీకాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం సందర్భంగా జిల్లాల్లో నాలుగు నెలల పైబడి పశువులన్నిటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి వైరస్ వలన పశువులకు సోకుతుంది. ఈ వ్యాధి పశువులకు సోకడం వల్ల పశువులలో ఉత్పాదన శక్తి పునరుత్పత్తి శక్తి సామర్థ్యం తగ్గుతుందన్నారు. ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందని అందువల్ల నాలుగు నెలల వయస్సు దాటిన దూడలకు పశువులకు ఏడాదికి రెండుసార్లు వ్యాధి నిరోధక టీకాలు ఖచ్చితంగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, యాదయ్య,శంకరయ్య, సతీష్, రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

- **రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను సొంత వాహనంలో ఆసుపత్రికి తరలింపు**



**మెదక్ అక్టోబర్ 24 (సిరిన్యూస్) :** మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించారు. శుక్రవా రం మెదక్ పట్టణంలో సాయి దత్త థియేటర్ సమీపంలో ఒక మహిళ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనము ఢీకొనడంతో తలకు కాలుకు గాయాలయ్యాయి. అదేసమయంలో అటుగా మెదక్ కలెక్టర్ కార్యాలయంకు సమీక్ష సమావేశానికి వెళ్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సంఘటనను చూసి చలించారు.గాయపడిన మహిళ పరిస్థితిని చూసి తాగడానికి వాటర్ ఇచ్చి ,వారికి మనోధైర్యం కల్పించి, దగ్గరుండి ప్రభుత్వాసుపత్రికి తన సొంత వాహనంలో తరలించారు. వారికి త్వరితగతిన మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను కూడా ఎమ్మెల్యే ఆదేశించారు.మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యేను పలువురు ప్రజలు అభినందించారు.

# తెలంగాణ విద్యుత్ అర్టిసన్ ఎంప్లాయిస్ సభను విజయవంతం చేయండి

- **జిల్లా యునియన్ ఉపాధ్యక్షులు మొగులయ్య**



**టేక్మాల్ అక్టోబర్ 24: సిరి న్యూస్:** ఈనెల 25 వ తేదీన మెదక్ లో నిర్వహించనున్న విద్యుత్ ఆర్టీసన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు పి మొగులయ్య పిలుపునిచ్చారు. మెదక్ సాయి బాలాజీ గార్డెన్ లో తమ సమస్యల పరిష్కారానికి తలపెట్టిన ఉమ్మడి జిల్లా సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట వరం

- **నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రాజిరెడ్డి**



**కొల్చారం అక్టోబర్ 24 ( సిరి న్యూస్)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం అని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగంపేట రాంపూర్ గ్రామానికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఆయన పంపిణీ చేశారు. చిన్న ఘనపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదం గురై గాయపడ్డ మల్లేష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం సంగాయపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు . మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఉన్నారు. రంగంపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్న ఆవుల రాజిరెడ్డి





# చిప్ డిజైన్, తయారీలో అపార అవకాశాలు

- **2030 నాటి 1.15 లక్షల కొత్త ఉద్యోగాలకు అవకాశం**
- **మైక్రోచిప్ ఇండియా సీనియర్ టెక్నికల్ స్టాఫ్ ఆర్. సంజీవ్ కుమార్**

**పటాన్ చెరు, అక్టోబర్ 24, (సిరి న్యూస్)** : జాతీయ 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో చిప్ డిజైన్, తయారీపై గణనీయంగా దృష్టి సారించిన నేపథ్యంలో, మన దేశంలో సెమీ కండక్టర్ నిపుణులకు డిమాండ్ పెరుగుతోందని మైక్రోచిప్ ఇండియా సీనియర్ టెక్నికల్ స్టాఫ్ ఆర్.సంజీవ్ కుమార్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం 'వీఎల్ఎస్ఐ కెరీర్లు: మార్గాలు, నైపుణ్యాలు, సెమీకండక్టర్ యుగంలో అవకాశాలు' అనే అంశంపై గురువారం నైపుణ్యోపన్యాసాన్ని ఏర్పాటు చేసింది. పరిశ్రమ నిపుణుడి హోదాలో పాల్గొన్న సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. వీఎల్ఎస్ఐ లో విజయవంతమైన కెరీర్ ను నిర్మించడానికి ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన అవశ్యమని చెప్పారు. ఒక అంచనా ప్రకారం, 2030 నాటికి ఈ రంగంలో 1.15 లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలున్నట్టు ఆయన వెల్లడించారు. వీఎల్ఎస్ఐ పరిశ్రమలో ఫ్రంట్-ఎండ్ డిజిటల్ డిజైన్, బ్యాక్-ఎండ్ లేదా ఫిజికల్ డిజైన్, అనలాగ్ అండ్ మిక్స్డ్-సిగ్నల్ డిజైన్, ఆర్ఎఫ్ అండ్ వైర్ లెస్, మెమరీ అండ్ డివైజెస్, ఈడీఏ లేదా మెథడాలజీ, ఎమర్జింగ్ సిస్టమ్ అప్లికేషన్స్ వంటి కీలకమైన కెరీర్ మార్గాలను ఆయన వివరించారు. స్వీయఅభ్యాసం, ప్రాజెక్టులను చేపట్టడం ద్వారా అనుభవాన్ని గడించడం, ఎన్ పీ టెల్ వంటి ఆన్ లైన్ కోర్సులు, ఐ ట్రిపుల్ ఈ, ఇతర ప్రముఖ జర్నల్స్ నుంచి పరిశోధన సాహిత్యంతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సంజీవ్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ సీహెచ్.సుమంత్ కుమార్, ఎం.నరేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# హెట్రో డ్రగ్స్ కంపెనీ యాజమాన్యాని అరెస్ట్ చేయాలి

- **పటాన్‌చెరు పీసీబీ ఈఈని సస్పెండ్ చేయాలి**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 24 (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామం నల్లచెరువు కాలుష్యానికి కారణమైన హెట్రో డ్రగ్స్ యాజమాన్యంను వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంకు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాధురికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమడుగు కాలుష్యంకు కారణం అయినా హెట్రో డ్రగ్స్ యాజమా న్యంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా రైతులు, ప్రజలు ఆందోళన చేస్తా ఉంటే పీసీబీ రెవిన్యూ అధికారులు కనీసం గ్రామాన్ని సందర్శించడం లేదని విమర్శించారు. కాలుష్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పిసీబీ ఈఈ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు 4 గొలుసు కట్టు చెరువుల క్రింద 5400 ఎకరాలు భూములు నష్టం జరుగుతుందన్నారు. గ్రామంలో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బోర్లు పాడవుతున్న, వందల సంఖ్యలో బర్లు, గోర్లు చనిపోతున్న అధికారులు స్పందించటం లేదన్నారు. త్రాగు నీళ్లు కూడా సరిగ్గా లేవన్నారు. రైతులు, ప్రజలు,వృతిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాలుష్య వ్యర్థ పదార్థాలు నక్క వాగు ద్వారా జిల్లాకు గుండెకాయలాంటి మంజీరా నది కూడ కాలుష్యం అవుతున్నదని అన్నారు. సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎ పటాన్చెరు ఏరియా కార్యదర్శి బి.నాగేశ్వరరావు, రైతు సంగం జిల్లా అధ్యక్షులు రాజయ్య, నాయకులు నర్సింహా రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన క్రీడల అధికారిగా రమేష్





**మెదక్ ప్రతినిధి (సిరి న్యూస్)** : మెదక్ జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారిగా తుప్రాన్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న రమేష్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం అయన బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా విద్యాదికారి శ్రీ. డి. రాధకిషన్ ఏఎంఒ శ్రీ సుదర్శన్ మూర్తి, ఆధ్వర్యంలో గారితో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించడం జరిగింది.

# నడుస్తున్న కారులో మంటలు

- **తప్పిన ప్రమాదం**





**పటాన్ చెరు, అక్టోబర్ 24 (సిరి న్యూస్)** : పటాన్ చెరు ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నెంబర్ 3 సమీపంలో అకస్మాత్తు గా నడుస్తున్న కారులో మంటలు చెలరేగి న సంఘటన శుక్రవారం నాడు చోటు చేసుకుంది. సిద్ధిపేట నివాసులు నాగుల పల్లి లో ఒక శుభ కార్యానికి వెళుతుండ గా కారు ఇంజన్లో నుండి పోగలు రావడంతో ప్రయాణీజుకు కిందికి దిగారు. ఒక్కసారిగా మంటలు అంటు కోవడంతో కారు పూర్తిగా దగ్ధం అయింది. అదే సమయంలో అటు వైపు వెళ్తున్న బి ఆర్ ఎస్ నాయకులు మాణిక్ యాదవ్ తదితరులు తక్షణమే స్పందించి ఫైర్ ఇంజిన్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరు కున్న అగ్న మాపక సిబ్బంది మంటలు ఆపి వేశారు. డ్రైవర్ అప్రమత్తత తో కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఏలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమయ్యి ఉండ వచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# సంగారెడ్డి ఫల పరిశోధన కేంద్రంలో జామ, సీతఫలం రకాల ప్రదర్శన




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 24 (సిరి న్యూస్)** : శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని సంగారెడ్డి లోని ఫల పరిశోధన స్థానంలో ఒక రోజు జామ, సీతఫలం రకాల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. యూనివర్సిటీలో చదువుతున్న రాజేంద్రనగర్ బి.ఎస్సి చివరి సంవత్సరం రావేప్ విద్యార్థినిలు తమ కోర్సులో భాగంగా ప్రదర్శనను వీక్షించారు. ఆలాగే రకాలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా.వి.సుచిత్ర మాట్లాడుతూ జామ 24 రకాలను ఆలాగే సీతఫలం 13 రకాలను ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ లో ఉన్న జామ,సీతఫలం జన్యు సంపద గురించి ఆలాగే ప్రతీ రకం యొక్క విశేషత, ప్రత్యేకను విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫల పరిశోధన స్థానం శాస్త్రవేతలు హరికాంత్, నితీష్, మాధవి, మౌనిక పాల్గొన్నారు.





# ఆత్మీయతతో వచ్చి అనంత లోకాలకు

- కర్నూల్ బస్సు ప్రమాద ఘటనలో మెదక్ జిల్లాకు చెందిన తల్లీ కూతుళ్ళ సజీవ దహనం

**మెదక్ అక్టోబర్ 24 (సిరిన్యూస్) :** ఆత్మీయులను కలవడానికి వచ్చి అగ్నికి ఆహుతి అయ్యారు.మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన తల్లి కూతురు ట్రావెల్స్ బస్సు ప్రమాదం లో సజీవ దహనం అయ్యారు.వివరాల్లోకి వెళితే కర్నూలు జిల్లాలో అక్టోబర్ 24 తెల్లవారుఝామున ఘోర బస్సు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరీ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు కర్నూలు శివారులోని చిన్న టేకూరు సమీపంలో ఉల్లిందకొండ క్రాస్ వద్ద మంటల్లో దగ్ధమైంది.ఈ సంఘటనలో మెదక్ మండలం శివ్వాయిపల్లికి గ్రామానికి చెందిన తల్లీ కూతుళ్లు మంగ సంధ్యారాణి(43), మంగ చందన (23) ప్రాణాలు కోల్పోయారు.మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన మంగ ఆనంద్ గౌడ్ దుబాయ్ లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డాడు. ఆనంద్ గౌడ్ కు పాపన్న పేటకు చెందిన సుధారాణితో వివాహం



జరిగింది.వీరికి కుమారుడు శ్రీవల్లభ్ గౌడ్, కుమార్తె మంగ చందన (23) ఉన్నారు. కుమారుడు అలహాబాద్ లో విద్యను అభ్యసిస్తున్నాడు.కుమార్తె చందన బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటుంది.ఆనంద్ గౌడ్ సుధారాణిలు దుబాయ్ లో ఉంటూ అప్పుడప్పుడు వచ్చి పోతుంటారు. పాపన్నపేటలో ఉన్న తల్లిదండ్రుల ఇంటికి సుధారాణి భర్త పిల్లలతో కలిసి ఇటీవల వచ్చారు.రెండు రోజుల క్రితం ఆనంద్ గౌడ్, వల్లభగౌడ్ వెళ్లిపోగా గురువారం సాయంత్రం సంధ్యారాణి, చందనలు చింతల్ నుంచి ప్రైవేట్ బస్సులో బెంగళూరు బయలుదేరారు.కూతురు చందనను బెంగుళూరులో దింపివేసి అక్కడ నుంచి దుబాయ్ వెళ్లేందుకు సంధ్యారాణి ఏర్పాటు చేసుకున్నారు.కానీ తెల్లవారుజామున అగ్ని రూపంలో వచ్చిన మృత్యువు ఆ ఇద్దరి తల్లి కూతురిని సజీవ దానం చేసింది.బస్సు ప్రమాదంలో 20 మందికి పై మృత్యువాత పడగా అందులో మెదక్ మండలం శివ్వాయిపల్లి కి చెందిన తల్లి కూతురు ఉండడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. విదేశాల్లో ఉన్న అప్పుడప్పుడు కుటుంబీకులను పలకరించేందుకు వచ్చి వెళ్లే ఆనంద్ కుటుంబం ఇలా ప్రమాదంలో మృతి చెందడంతో పలువురు కన్నీరు పెట్టుకున్నారు. పాపన్నపేటకు చెందిన మాజీ సర్పంచ్ గంధం గురుమూర్తి గౌడ్ సోదరి సంధ్యారాణి మృతి చెందడంతో ఆ గ్రామంలో కూడా విషాదం అలుముకుంది.





## కపాస్ కిసాన్ మొబైల్ యాప్ తప్పనిసరి



- రైతులకు యాప్ గురించి అవగాహన
- మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్

**కౌడిపల్లి అక్టోబర్ 24 ( సిరి న్యూస్) :** పత్తి రైతులు పత్తి కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా కిసాన్ కాపాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని యాప్ ద్వారానే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ పత్తి రైతులకు సూచించారు.. శుక్రవారం మండల పరిధిలోని పీర్ల తండా గ్రామ పంచాయతీ లోపత్తి రైతులకు కిసాన్ కాపాస్ యాప్ గురించి అవగాహన కల్పించారు.అదే విధంగా పత్తి పంట సాగు చేసిన వారి రైతుల వివరాలు గ్రామపంచాయతీ లో నమోదు చేశారు.. పత్తి పండించిన రైతులు తమ పత్తిని సీసీఐ కు మద్దతు ధరకు అమ్మాలంటే ముందుగా ప్రతి రైతు వ్యక్తిగతంగా "కపాస్ కిసాన్" అనే మొబైల్ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి, స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ బుక్ అయిన తేదీకి మిల్లుకు పత్తిని తీసుకుని వెల్లాలని. స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు. పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవడం కోసం మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దగ్గరికి వెళ్లి చేయించుకోవాలని సూచించారు.. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిణి స్రవంతి , రైతులు గణేష్, పుల సింగ్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో మహిళ మృతి



**కౌడిపల్లి అక్టోబర్ 24 (సిరి న్యూస్) :** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళల గుండె పోటుతో మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి బస్టాండ్ లో జరిగింది వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల సిరిపురం గ్రామానికి చెందిన బాయికాడి బాలమణి 65 ముగ్గురు ఆడబిడ్డలు ఒక కుమారుడు కాగా అయితే బాలమణి రెండవ కుమార్తె కొల్చారం మండలం రంగంపేట గ్రామం కాగా బాలమని గురువారం కుమార్తె వద్దకు వచ్చి ఒకరోజు ఉండి శుక్రవారం కౌడిపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి బయలుదేరింది పోతన్ శెట్టిపల్లి నుండి సికింద్రాబాద్ బస్సు ఎక్కి కౌడిపల్లి బస్టాండ్ లో బస్సు నిలపగా దిగే క్రమంలో బాలమని ఒక్కసారిగా కుప్పకూలింది వెంటనే ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు సి పి ఆర్ చేసి ప్రయత్నించిన బాలమని మృతి చెందింది

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.